ప్రతినెలా సివిల్ రైట్స్‌డేను నిర్వహించాలి

● ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మాట్లాడుతున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

నల్లగొండ, మార్చి 11: షెడ్యూల్డ్ కులాలు, తెగల వారిపై దాడుల నివారణ, అంటరానితనంపై అవగాహనకు గ్రామాల్లో ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్‌డేను తప్పనిసరిగా నిర్వహించాలని, మూడు నెలలకు ఒకసారి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. మంగళవారం నల్లగొండకు వచ్చిన ఆయన కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో కమిషన్ సభ్యులతో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, వాటికి సంబంధించిన కేసులపై సమీక్షించారు. ఎస్సీల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ భూములకు సంబంధించి 9 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిపై మార్చి31లోగా నివేదిక పంపించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. దాడుల విషయంలో పెండింగ్‌లో ఉన్న 17 కేసులకు సంబంధించి నివేదికలు పంపించాలని ఎస్సీ శరత్ చంద్రను ఆదేశించారు. ఎస్సీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఇప్పటికే 12కేసులకు సంబంధించిన నివేదికలు పంపించామని, త్వరలో మిగిలినవి పంపిస్దామన్నారు. ఔట్‌సోర్సింగ్ ఏజన్సీల విషయంలో ఎస్సీ, ఎస్టీలను ప్రోత్సహించాలని, సబ్‌ప్లాన్ విషయంలో ఎవరైన లక్ష్మణ రేఖ దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరించారు. సమావేశంలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, కుప్రం నీలాదేవి, ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్, ఏఎస్పీ మౌనిక, డీడీలు కోటేశ్వర్ రావు, రాజ్‌కుమార్, దళిత సంఘం ప్రతినిదులు మహేందర్, నాగార్జున పాల్గొన్నారు.

కళాశాలలు యూనివర్సిటీ నిబంధనలు పాటించాలి

● ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

రామగిరి, మార్చి 11: బీఈడీ, బీపీఈడీ కళాశాలలు మారుతున్న ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అందించాలని మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. ఎంజీయూలో ఉమ్మడి జిల్లాలోని ఎంఈడీ, బీఈడీ, బీపీఈడీ, ఎంపీఈడీ కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్‌తో మంగళవారం అకడమిక్ రీవ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలు యూనివర్సిటీ నిబంధనలు పాటించాని, విద్యార్థులు, అధ్యాపకులకు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలన్నారు. ప్రతి కళాశాలలో అర్హులైన అధ్యాపకులు ఉండాలని, రోజువారీగా కరిక్యులం, కో కరిక్యులం అంశాలల్లో బోధన సాగాలన్నారు. విద్యార్థుల హాజరు 80శాతం ఉండాలని, లేని పక్షంలో పరీక్షలకు అనుమతి ఉండదన్నారు. మారిన నూతన సిలబస్‌కు సంబంధించి మార్కెట్‌లో పాఠ్యపుస్తకలు అందుబాటులో లేవని, పుస్తకాలను అందుబాటులో ఉండేలా చూడాలని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ బొడ్డుపల్లి రామకృష్ణ, పాపయ్య, సయ్యద్ జాఫర్, తాటి శ్రీనివాస్ వీసీ దృష్టికి తీసుకొచ్చారు. ఎంజీయూ అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ వై.ప్రశాంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి జి.ఉపేందర్ రెడ్డి, ఆడిట్‌సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. జయంతి, కోఆర్డినేటర్ అమరేందర్, సీనియర్ అసిస్టెంట్ సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్‌ఏల వారసులకు వీఎల్‌ఓ నియామకాల్లో ప్రాధాన్యమివ్వాలి

● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, మార్చి 11 : 61 ఏండ్లు పైబడిన వీఆర్‌ఏల వారసులకు వీఎల్‌ఓ నియామకాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెవెన్యూ అధికారుల సమక్షంలో వీఆర్ఏ జేఏసీ నాయకులతో చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్ఏల్లో విద్యార్హతను బట్టి 1675 మందిని వివిధ ఉద్యోగాల్లో సర్దుబాటు చేశారన్నారు. మిగిలిన 3797 మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఉద్యోగాలు ఇవ్వడంలో కాలయాపన చేస్తుందని, తక్షణమే ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 2020 సెప్టెంబర్ 9న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలకు పేస్కేల్‌తో పాటు వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి తూచా తప్పకుండా అమలు చేసిందన్నారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో జీఓ నంబర్ 8185 లను విడుదల చేసిందని గుర్తు చేశారు. వీఆర్ఏల పట్ల చిత్తశుద్ధి లేకనే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల నుంచి కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ కాలయాపనతోనే కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 340 మందికిపైగా వీఆర్ఎలు మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే వీఆర్ఏల వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎల్ ఆర్ఎస్‌పై 25శాతం రాయితీని ప్రచారం చేయాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీలగిరి, మార్చి11: రాష్ట్ర ప్రభుత్వం పాట్ల రెగ్యులరైజేషన్‌కు ఈ నెల 31లోగా ఎల్ఆర్ఎస్‌ను చెల్లించిని వారికి 25 శాతం రాయితీ ఇస్తున్న విషయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నల్లగొండ మున్సిపల్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్‌పై లైసెన్స్ టెక్నికల్ ప్లానర్లు, లేఔట్ ఓనర్లు, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ రైటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రాయితీ ఇవ్వడం గొప్ప విషయమన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

ఉదయ సముద్రం పరిశీలన

నల్లగొండ రూరల్ : జిల్లాలో ఆయా ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న పంటలకు నీరు అందించేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మంత్రుల ఆదేశాల మేరకు పానగల్ సమీపంలోని ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు. ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిధిలో ఉన్న 67వేల ఎకరాలకు వారబందీ ప్రకారం పంట కోతకు వచ్చే వరకు నీటిని అందిస్తామన్నారు. ఆమె వెంట డీఏఓ శ్రవణ్, ఉదయ సముద్రం ఈఈ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఎంజీయూలో గోల్డ్‌మెడల్స్ కోసం రూ.10లక్షల విరాళం

రామగిరి, మార్చి 11: తెలుగు భాషలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంజీయూలో అందించే గోల్డ్‌మెడల్స్ కోసం రిటైర్డ్ ప్రొఫెసర్లు మంగళవారం రూ. 10లక్షల విరాళాన్ని అందించారు. రిటైర్డ్ ప్రొఫెసర్లు ఇంద్రసేనారెడ్డి, ఎం.ఇంద్రారెడ్డి, కె.సత్యనారాయణ రెడ్డి, కె.లింగారెడ్డి, కె.విజయందర్‌రెడ్డి దీనిని వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటిలో బంగారు పతకాలకు రూ. 3 లక్షలు, రూ. 6లక్షలు ప్రతి సంవత్సరం విద్యార్థులకు నిపుణులతో ఏర్పాటు చేసే స్మారక ఉపన్యాసాలకు ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, సీఓఈ జి.ఉపేందర్‌రెడ్డి, ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి, ఎంజీయూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేందర్‌రెడ్డి, కామర్స్ అండ్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ మారం వెంకటరమణారెడ్డి, స్పోర్ట్స్‌బోర్డు డైరెక్టర్ హరీశ్‌కుమార్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు

పైప్‌లైన్‌వద్ద గుంతను పూడ్చిన అధికారులు

దామరచర్ల, మార్చి 11: మండల కేంద్రంలోని నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారి వెంట పైపులైన్ లీకేజీని మంగళవారం అధికారులు సరిచేశారు. లీకేజీ కారణంగా నీరు వృథాగా పోతున్న వైనంపై ఈనెల 9న నమస్తే తెలంగాణాలో ప్రచురితమైన 'ముంచుకొస్తున్న ముప్పు-కలుగదా కనువిప్పు' కథనానికి అధికారులు స్పందించి స్థానిక సిబ్బందితో కలిసి లీకేజీని సరిచేసి గుంతను పూడ్చివేశారు. దాంతో గ్రామస్తులు నమస్తే తెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my clients, **Mr. B. Rohith,** this notice is hereby given to the general public that my client is the owner of the property being Premises bearing No. 8-252 & 8-253, on land admeasuring 260.54 Sq.Yds. in Survey No. 480/^A5 & 480/^B5, 480/^A5, Covered under Block No. 7 (Old), New Block No. 8, situated at Nampally Village and Gram Panchayat, Nampally Mandal, Nalgonda District, having purchased the same vide Registered Sale Deed bearing Doc. No: 14077 of 2024, Dated 28-12-2024 from Mr. G. Naveen Reddy and Mrs.G. Anitha.

It is informed to the general public that, my client has lost/misplaced the original link title document of the property i.e., Registered Gift Settlement Deed bearing Doc. No: 7577 of 2015, Dated 09-09-2015 in favour of Mr. K.Chandraiah and the same is not available in original with my client.

It is further informed that, any person who has found or who finds the above mentioned Original Title Deed, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within **10 days** from the date of publication of this notice with relevant documents in support of their claim.

Sd/- SRIRAM REGANI, Advocate
Flat No. 307, MNK'S Vittal's Central Court,
New Bhoiguda, Secunderabad, Pin Code # 500 003,
Contact # 9849781090,
E-Mail: sriramregani@gmail.com
Date: 11-03-2025

31 వరకు ఎల్ ఆర్ఎస్ గడువు

నకిరేకల్/మిర్యాలగూడటౌన్, మార్చి 11 : 2020లో రూ.1000 చెల్లించి ఎల్ఆర్ఎస్ కోసం రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులకు, అనుమతిలేని లేఅవుట్లలో ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు 25 శాతం ఫీజు రాయితీతో ఈ నెల 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని నకిరేకల్ , మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్లు డి. బాలయ్య, ఎండీ.యూసుఫ్ తెలిపారు, అనుమతి లేని లేఅవుట్లలో రిజిస్ట్రేషన్ కాని వాటిని కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్ బలరాం, అధికారులు పాల్గొన్నారు.

నేడు నల్లగొండ పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, మార్చి 11: పట్టణంలో 11 కేవీ విద్యుత్ లైన్ల మర్మతుల నేపథ్యంలో బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ ఆఫీస్ రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు, శివాలయం ఏరియా ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ

త్రిపురారం, మార్చి 11: మండలంలోని పలువురు దివ్యాంగులకు మంగళవారం నల్లగొండలోని డైట్ కళాశాలలో అలింకో సంస్థ వీల్‌చైర్లు పంపిణీ చేసినట్లు ఎంఈవో రవి తెలిపారు. త్రిపురారంలోని ఫిజియోథెరపీ శిబిరంలో పాల్గొనే విద్యార్థులు వీల్‌చైర్స్ ఉపయోగించి ప్రతిరోజు పాఠశాలకు హాజరైతే వారిలో గణనీయమైన మార్పులు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్పీ సభ్యులు జానిపాషా, శ్రీనివాస్, ఫిజియోథెరపిస్ట్ మధు, త్రిపురారం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వనజ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

శాలిగౌరారం, మార్చి 11 : మండలంలోని శాలిలింగోటం గ్రామానికి చెందిన బాషబోయిన సైదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న తుడిమిడి గ్రామానికి చెందిన పవన్ సాయి ఆస్పత్రి ఎండీ ఆలేటి శ్రీనివాస్ మంగళవారం కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు.

నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు : కమిషనర్

చిట్యాల, మార్చి 11 : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ వీరేందర్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని 12 వార్డులకు ప్రత్యేక అధికారులను, సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. ఎక్కడైనా తాగునీటి ఎద్దడి ఏర్పడితే ఆయా వార్డులకు నియమించిన ప్రత్యేకాధికారికి తెలుపాలని సూచించారు.

ట్రాన్స్‌కో డీఈ బదిలీ

మిర్యాలగూడటౌన్, మార్చి11: ట్రాన్స్‌కో మిర్యాలగూడ డీఈ శ్రీనివాస సుధీర్‌కుమార్ భువనగిరి ఎస్ఈ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న శ్రీనివాసాచారిని మిర్యాలగూడ డీఈగా నియమించారు. సిబ్బంది ప్రమోషన్ల విషయంలో సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో కొన్ని సంఘాల వారు ఆందోళన చేపట్టడం, పరస్పర వినతిపత్రాలు అందించడంతో ఉన్నతాధికారులు ఆయనను బదిలీ చేసినట్టు సమాచారం.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

మిర్యాలగూడ రూరల్, మార్చి11 : మిర్యాలగూడ మండలంలోని నందిపహాడ్, రవీంద్రనగర్ కాలనీల్లోని ఎరువుల దుకాణాల్లో మంగళవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. లక్ష్మీవెంకటేశ్వర, రైతు ఆగ్రో సేవా కేంద్రం దుకాణాలను తనిఖీ చేసి షాపువద్దకు వచ్చిన రైతులతో విజిలెన్స్ అధికారులు మాట్లాడారు. దుకాణ యజమానులు బలవంతంగా ఎరువులను అంటగడుతున్నారని రైతులు చెప్పగా వారి వాగ్మూలం నమోదు చేసుకున్నారు. షాపుల్లో కాలపరిమితి ముగిసిన రూ. 1.97లక్షల విలువైన పురుగుల మందులను గుర్తించి సీజ్ చేశారు. షాపుల యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ సీఐ సర్సింహారెడ్డి, గౌస్, ఏఓ ధీరావత్ సైదా నాయక్ , ఏఈఓ షఫీ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

దామరచర్ల, మార్చి 11: మండలంలోని కొండ్రపోల్ గ్రామానికి చెందిన కుంకునూరి నర్సింహారావు(70) మంగళవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. నర్సింహారావు ఉదయం నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డు వెంట వాకింగ్ చేస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అకర్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

మర్రిగూడ, మార్చి 11 : పట్టాదారు పాసుపుస్తకం లేకుండా రెవెన్యూ అధికారులు చేసిన అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన నీల మహేశ్వర్ మంగళవారం జిల్లా కలెక్టర్, చండూరు ఆర్డీఓకు వినతిపత్రం అందించారు.

త్వరలో లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు

● ఎమ్మెల్యే వేముల వీరేశం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి, మార్చి 11 : మండలంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లకు మరమ్మతులు పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరలో అందిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల, ఔరవాణి గ్రామాల్లో రూ.1.40 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల ఊషయ్య, వడ్డె భూపాల్, దూదిమెట్ల సత్త య్య, సట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెంల అచ్చాలు, ఐతరాజు యాదయ్య పాల్గొన్నారు.

కేసుల విచారణలో పకడ్బందీగా ఆధారాలు సేకరించాలి

● ఎస్పీ శరత్ చంద్రపవార్

నీలగిరి, మార్చి 10 : జిల్లాలో జరుగుతున్న నేరాల విచారణ పకడ్బందీగా చేపట్టి ఆధారాలు సేకరించాలని, వాటిని కోర్టులో అందించి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు జరిగినప్పుడు కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలన చేసి ఫైనల్ చేయాలన్నారు. పోక్సో, గ్రేవ్ కేసులకు సంబంధించి వేగంగా విచారణ పూర్తి చేసి కోర్టులో శిక్ష పడేలా చూడాలాన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓవర్‌లోడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడిపే విషయమై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100పై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ మౌనిక, డీఎస్పీలు రమేశ్, విఠల్‌రెడ్డి, శివరాంరెడ్డి, రాజశేఖర్ రాజు, సైదా సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, రైస్‌మిల్లర్లు

మిర్యాలగూడ, మార్చి 11: మిర్యాలగూడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రైస్‌మిల్లర్స్ సహకారంతో మంగళవారం పట్టణంలోని గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు మధ్యాహ్న భోజనం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్ గుడిపాటి శ్రీనివాస్ అనిత దంపతుల వివాహ వార్షికోత్సవం, పాల్వాయి నరసింహారెడ్డి కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా నిరుద్యోగులకు భోజనం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, దేశిడి శేఖర్‌రెడ్డి, మహమ్మద్ జాని, డాక్టర్ జాడి రాజు పాల్గొన్నారు.

గ్రూప్ 1 ఫలితాల్లో యువకుడి ప్రతిభ

మునుగోడు, మార్చి11 : గ్రూప్-1 ఫలితాల్లో మండలంలోని గూడపూర్ గ్రామానికి చెందిన నన్నూరి మనోజ్‌కుమార్‌రెడ్డి 517 మార్కులు సాధించాడు. తండ్రి వెంకట్‌రాంరెడ్డి రైతు కాగా తల్లి విజయలక్ష్మి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. వెంకట్‌రాంరెడ్డికి గ్రామస్తులు కుటుంబ సభ్యులు అభినందించారు.

ముగ్గురు సీఐల బదిలీ

నీలగిరి, మార్చి 11 : జిల్లాలో పని చేస్తున్న ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ మల్టీ జోన్ -2 ఐజీ సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీసీఆర్బీలో ఉన్న కె.ఆదిరెడ్డిని నాంపల్లి సీఐగా, నల్లగొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న దూది రాజును చండూరు సీఐగా, నల్లగొండ ఎస్బీలో ఉన్న శివశంకర్‌ను కోదాడ టౌన్ సీఐగా బదిలీ చేశారు.

పేదవిద్యార్థులకు శిక్ష స్కూల్ కిట్ల పంపిణీ

విద్యార్థులకు స్కూల్ కిట్స్ అందించిన అధికారులు

డిండి, మార్చి 11 : మండలంలోని కందుకూరు జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో చదువుతున్న 203 మంది విద్యార్థులకు జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ కంపెనీ ఆధ్వర్యంలో జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ పేరుతో శిక్ష స్కూల్ కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంపెనీ సీఎస్ఆర్ సంతోష్, ప్లాంట్ ఇన్‌చార్జి కేవీ.నారాయణరెడ్డి, ఫౌలిమ, ప్రధానోపాధ్యాయులు టి.కర్ణాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

నకిరేకల్, మార్చి 11 : యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన నకిరేకల్ పట్టణంలో మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన షేక్ సయ్యద్(17) అమ్మ, అక్కతో కలిసి నకిరేకల్ పట్టణంలోని మెయిన్‌రోడ్డులో నివాసముంటున్నాడు. దివ్యాంగుడైన సయ్యద్ చిన్నపాటి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి సయ్యద్ అనారోగ్యానికి గురవడంతో తల్లి కూతురితో కలిసి నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. అప్పటికే సయ్యద్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతడి మృత దేహాన్ని సొంతూరుకు తరలించారు. మంగళవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించేందుకు సయ్యద్ దుస్తులు తీసేసరికి మృతుడి ఛాతిపై, కాళ్లపై గాయాలు ఉండడంతో బంధువులు డయల్ 100కు ఫోన్ చేశారు. పోలీసులు మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు.

బైక్‌లు దొంగిలిస్తున్న వ్యక్తి అరెస్టు

నీలగిరి, మార్చి 11 : తాగుడుకు బానిసై డబ్బుల కోసం దొంగతలనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ టూటౌన్ సీఐ రాఘవరావు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం పానగల్ ఫ్లైఓవర్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు గ్యాస్ స్టవ్‌లను బైక్‌పై పెట్టుకొని అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ప్రాంతంలోని హౌసింగ్‌బోర్డుకు చెందిన పెరిక కిరణ్‌గా గుర్తించామని పేర్కొన్నారు. ఎంఎల్‌టీ పూర్తి చేసిన కిరణ్ క్యాటరింగ్ పనిచేస్తూ మద్యానికి బానిసయ్యాడు. మద్యం సేవించేందుకు డబ్బులు లేక దొంగతనాలు చేయడం మొదలు పెట్టాడు. నల్లగొండ వన్‌టౌన్, టూటౌన్ స్టేషన్ల పరిధిలో నాలుగు మోటర్‌సైకిళ్లను, శివాజీనగర్ ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంట్లో రెండు గ్యాస్‌స్టౌవ్‌లను దొంగిలించినట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో టూటౌన్ ఎస్ఐ వై.సైదులు, సిబ్బంది ఉన్నారు.

కనకాల్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

● ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి


కనకాల్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), మార్చి 11: తిరుమలగిరి(సాగర్) మాజీ సర్పంచ్ శాగం కనకాల్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి కోరారు. కనకాల్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం గ్రామంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ పూలమాల వేసి నివాళులర్పించా రు. అనంతరం సువర్ణ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, పగడాల సైదులుయాదవ్, లింగారెడ్డి, గంగయ్య, చవ్వా న